కేపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

క్రీడలు మానసిక ఉత్సాహానికి దోహద పడతాయి

నవాబుపేట, జనవరి 9 ప్రభాతవార్త : యువతకు క్రీడలు శరీరానికి కావలసిన అత్యంత కీలకమైన పాత్ర పోషించే క్రీడలు క్రమశిక్షణకు మరియు శరీర దారుణ్యానికి, దోహదపడతాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వాళ్లలో ఉండే నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఆటలు ఉపయోగపడతాయని అవి మానసిక ఉత్సాహానికి దోహద పడతాయి అని జడచర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం నవాబ్‌పేట మండలంలో కొల్లూరు గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని కెపిఎల్ సీజన్ 5వ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇంకా అనేక రకాలుగా యువత కు ప్రభుత్వం ప్రోత్సహించి అనేక రకాలుగా జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి ఆయన క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నరసింహచారి, కృష్ణ చెన్నకేశవులు, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, అరవింద్, బాలుగౌడ్, చిట్టెంపల్లి రఘు, భరత్‌లతో పాటు నవాబుపేట మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మార్కెట్ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్, తులసిరామ్ నాయక్, దేపల్లి వెంకటేష్ గౌడ్, వాసు యాదవ్, యువజన మండల యూత్ అధ్యక్షులు నీలకంఠం, ఉపాధ్యక్షులు బోవల్ల, రాజశేఖర్, తానేం సురేష్ అంబదాస్, రామ్మోహన్ గౌడ్, గోపాల్ కోట్ల రాజేష్ కొండలు, మరియు గ్రామ ప్రజా ప్రతినిధుల,ఆధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభం అయింది ఈ టోర్నమెంట్ దాదాపు మూడు రోజులు సాగవచ్చు అని ఆర్గనైజర్స్ తెలియజేశారు.

టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనుల ప్రగతి

- గ్రామాభివృద్ధికి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోండి
- కొండారెడ్డిపల్లి అభివృద్ధి కోసం సమన్వయ చర్యలు చేపట్టండి
- అభివృద్ధి పనుల నాణ్యతకు ప్రాధాన్యత
- జిల్లా కలెక్టర్ అభివృద్ధి పనులపై సమీక్ష
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, జనవరి 9 ప్రభాతవార్త: వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి, అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులపై కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవనంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండారెడ్డిపల్లి పర్యటనలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలిస్తూ వాటిని వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.దసరా పండగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, మిల్క్ బల్క్ కూలింగ్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పనులను నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల అమలు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అత్యంత ప్రాధాన్యతగల అంశమని తెలిపారు. అభివృద్ధి పనుల నిర్మాణంతో పరిమితం కాకుండా వాటి నాణ్యతపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల పటిష్టత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని, అందుకు అధికారులు సమన్వయం చేసి పనిచేయాలని కోరారు. గ్రామంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ, సెంట్రల్ లైటింగ్ మరియు మిషన్ భగీరథ పైపులైన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాజెక్టులు గ్రామాభివృద్ధికి ఎంతో ముఖ్యమైనవని పేర్కొంటూ వాటి పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి గ్రామ పునరుత్థానానికి దోహదపడుతుందని, తద్వారా గ్రామస్తులకు ప్రాముఖ్యత కలిగిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రతి శాఖను పనుల ప్రగతి, ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు వంటి అంశాలపై చర్చించారు. అధికారులకు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించి, అవి సాధనకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట గ్రామ ప్రత్యేక అధికారి జివి.రమేష్, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, వంగూరు తహసీల్దార్ మురళీమోహన్, ఆర్‌అండ్‌బి ఈఈ నరేందర్‌రెడ్డి, పంచాయితీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మిల్క్ బల్క్ కూలింగ్ సెంటర్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

రాష్ట్రంలో 24 గంటల

నాణ్యమైన విద్యుత్

- యుద్ధప్రాతిపదికన పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టుల పూర్తి చేస్తాం
- పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి
- జిల్లాలో రూ.23 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు
- రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ
- అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా
- రుణమాఫీ కానివారికి సైతం రుణమాఫీ

రేవల్లిలో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న భట్టి విక్రమార్క,చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

వనపర్తి ప్రతినిధి జనవరి 9 ప్రభాతవార్త : రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో పాటు మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి సుమారు రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ. 2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం, గోపాల్పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరుద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కృష్ణా నదిపై కోయల్ సాగర్, భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసిందని, పాలమూరు రంగారెడ్డి ఎల్ఐ పథకానికి జిఓ జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని భట్టి అన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగల లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటివి కార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘణపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీని గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,చిత్రంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

కలెక్టరేట్‌పై సోలార్ విద్యుత్ కేంద్రాన్ని, ప్రారంభిస్తున్న భట్టి విక్రమార్క

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

ఉప్పునుంతల, జనవరి 9 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం గురువారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా వేముల నరసింహారావు తో పాటు పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మామిళ్ళపల్లి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించు కుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషితో రూ.20 లక్షల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, వాటి పనులు పూర్తి చేసే విధంగా నూతన కార్యవర్గం, గ్రామస్తులు సహకరించాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుంచి పాలక మండలి లేకపోవడంతో గత సంవత్సరం తాత్కాలిక ఉత్సాహ కమిటీ నిర్వహణలో శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరిగిందని, ఈసారి నూతన కార్యవర్గంతో వచ్చే బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని నూతనంగా నియమించబడిన చైర్మన్ వేముల నరసింహారావు పేర్కొన్నారు. రైతు భరోసాతో రైతులను ఆదుకోవడం జరుగుతుందని, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన వేముల నరసింహారావుతో పాటు పాలక వర్గాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మామిళ్ళపల్లి దేవాదాయశాఖ ముఖ్య కార్యనిర్వాహణ శాఖ అధికారి నర్సింహులు, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్ రెడ్డి, లింగాల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు, కాల్వ గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ట సరిత, కార్నే లక్ష్మినారాయణ, మోహన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీను, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్య గౌడ్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ప్రజా పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి

రైతు భరోసాతో రైతులను ఆదుకుంటున్నాం

అట్టహాసంగా జరిగిన మామిళ్ళపల్లి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే

చదువుతోనే భవిష్యత్తు

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

అబ్బురపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, జనవరి 9 ప్రభాతవార్త: విద్యా వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు.జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లోని ఎస్పీకేఎం పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలకు కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చెప్పిన విషయాలను పిల్లలు వింటారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం ఆలోచనలు ఆవిష్కరణలు తనను ఎంతో అద్భుత పరిచయాన్ని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో 28 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారికి మెరుగైన విద్యార్థి అందించేందుకు తాను భవిష్యత్ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది ఆడపిల్లలు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌గర్ కలెక్టర్ ఎస్పీలు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.కొంతమంది యువత రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారని రాజకీయ నాయకులకు పిల్లని కూడా ఇవ్వరని చమత్కరించారు. మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.వైజ్ఞానిక ప్రదర్శనలకు మరిన్ని నిధులు సమకూర్చేలా తాను సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు అవకాశం కల్పించడానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయడంతోనే కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఎస్ఈ ఆర్‌టి డైరెక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ 33 జిల్లాల నుంచి 863 ప్రాజెక్టులు ప్రదర్శించారని తెలిపారు. ఇన్స్పైర్ విభాగంలో 29 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయని, ఆర్ఎస్‌బిఈపి విభాగంలో 25 ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయని తెలిపారు.జడ్చర్లలోని శ్లోకా పాఠశాలకు చెందిన వి. హర్షవర్ధన్ ఉపాధ్యాయురాలు ప్రీతి పద్మ మిశ్రా సాయంతో తయారు చేసిన లో కాస్ట్ అండ్ రీయూసబుల్ మిక్సర్ ఇన్ టూ పాటరీ మెషిన్ ప్రయోగం జాతీయస్థాయికి ఎంపికైంది.

జాతీయ స్థాయికి ఎంపికైన జడ్చర్ల శ్లోక స్కూల్ ప్రదర్శన

అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలి : జిల్లా కలెక్టర్

గద్వాల, జనవరి 9 ప్రభాతవార్త : అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవ గాహన సామర్థ్యం పెంపొందించుకోనాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. గురువారం స్థా నిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో పాఠశాల విద్యార్థు లకు సైన్స్, టెక్నాలజీ పై అవగాహన కల్పించాల నే ఉద్దేశంతో నిర్వహించిన కలాం స్ఫూర్తి యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ఏపీజే అబ్దుల్ కలాంతో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. నేటి సమాజంలో వి ద్యార్థులు వైజ్ఞానికత,నూతన ఆవిష్కరణలు ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కలాం కన్న కలలను సహకారం చేసి శాస్త్రవేత్తలు గా ఎదగాలన్నారు. ఫ్లో బస్సు ద్వారా రోబోటిక్స్ 3డి ప్రింటింగ్ ఏఆర్,విఆర్,ఎంఎల్ వంటి సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు మొబైల్ విని యోగించడం జరుగుతుందని, రాబోవు రోజులలో అన్ని పనులను రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర ద్వారా ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి వారికి ప్రేరణ కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకొని కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలని, సైంటిస్టులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫ్లో బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాలజీని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీక్షించారు. విద్యార్థులకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహకులకు సూచించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అబ్దుల్ కలాం కళలను సహకారం చేసేందుకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. నేటి సమాజం సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని, దేశాభివృద్ధికి సాంకేతికత ఎంతో అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా బస్సులో ఏర్పాటు చేసిన 16 అంశాలతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తిలకించే విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలన్నారు. వంద మంది చేసే పనిని ఈరోజు ఒక కంప్యూటర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, రాబోవు రోజులలో సాంకేతికంగా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులచే ముఖ్య అతిథులకు ఘనంగా మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జితేందర్, ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కళ స్ఫూర్తి యాత్ర సీఈఓ మధులాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ సందర్భంగా మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే

ఇండోర్ స్టేడియం సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

గద్వాల, జనవరి 9 ప్రభాతవార్త : ఇండోర్ స్టేడియంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్రీడాకారులు గురువారం స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యేని క్యాంప్‌ఆఫీస్ కార్యాలయంలో కలిసి ఇండోర్ స్టేడియంకు సంబంధించినటువంటిసమస్యలను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి వివరించారు. ఇండోర్ స్టేడియంలోకు సంబంధించినటు వంటి విషయము అదేవిధంగా చిన్నచిన్నరిపేర్లు, గ్రౌండ్ ఎగుడుదిగుడుగా ఉందని, పరిశుభ్రతకు సంబంధించినటువంటి అంశము, వాకర్స్‌కి త్రాగడానికి మంచినీరు అదేవిధంగా గ్రౌండ్‌లో నీరు బయటకు పోవడానికి డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా ఓపెన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం వివిధ సమస్యల పైన ఎమ్మెల్యే కి ఇండోర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ తరపున డిటిఎఫ్ ప్రభాకర్, రామమోహన్ శెట్టి, చందు, శ్రీనివాసులు, తదితరులు వినతిపత్రం సమర్పించారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న క్రీడాకారులు

వెల్ఫేర్ బోర్డులోని సెస్సు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

కొత్తకోట జనవరి 9 ప్రభాతవార్త : భవన ఇతర నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులోని సెస్సు నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనిమేట గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ సమావేశంలో కార్మికులు సభ్యత్వం చేశారు. అనంతరం మాట్లాడుతూ నిర్మాణ కార్మికునికి ప్రమాదానికి ఇస్తున్న 6లక్షలనుండి 10లక్షలు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్షనుండి 5లక్షల పెంచాలని దహన సంస్కరణల ఖర్చులు వివాహం ప్రసూతి కానుకను 30వేల నుండి లక్షరూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్‌బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే కార్మిక సంఘాల నాయకులతో నియమించాలని కోరారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్ల గృహ వసతి అడ్డాలో మౌలిక సౌకర్యాలు ఇతర పథకాలని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు ఆకుల రమేష్, ఉపాధ్యక్షులు రాజు, కోశాధికారి వెంకటేష్, మాజీ అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు జీ మన్యంకొండ, మల్లేష్, మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వాలు తీసుకుంటున్న కార్మికులు

ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

గద్వాల, జనవరి 9 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు శ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు దేవస్థానం ఆలయ నూతన చైర్మన్, డైరెక్టర్స్ ప్రమాణస్వీకార మహోత్సవం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 11 న శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కి ఆలయం కమిటీ నూతన చైర్మన్ వెంకట్ రాములు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి వేణుగోపాల్, నాయకులు, గద్వాల తిమ్మప్ప, రాముడు, నర్సింహులు, రామాంజనేయులు, రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను ఇస్తున్న చైర్మన్

తక్షణమే ఆర్డీఎస్ వృథా నీటిని ఆరికట్టాలి

మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు

అయిజ జనవరి 9 ప్రభాతవార్త : ఆర్డీఎస్ కాలువ లీకేజీ నీటిని తక్షణమే అరికట్టాలని మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు అధికారులను కోరారు. ఇందులో భాగంగా గురువారం కర్ణాటక రాష్ట్రంలోని రాజోలి బండ ఆనకట్టను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ రైతాంగానికి యాసంగి పంటకు నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా బుధవారం ఉదయం 1 టీఎంసీ నీటిని విడుదల చేశారన్నారు. అయితే ఇందులో వచ్చే 30 నీళ్ల లీకేజ్ వల్ల మళ్ళీ నదిలో కలుస్తున్నాయని తక్షణమే గద్వాల జిల్లా కలెక్టర్ స్పందించి వృధాగా పోతున్న మూడు వేయింటర్లను మూయించి సాగునీరుని అరికట్టాలని తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి పులికల్ చిన్న హనుమంతు, మాజీ ఎంపిటిసి ఉమేష్ గౌడ్ ,మాజీ సర్పంచ్ భద్రయ్య, మాజీ నీటి సంఘం నాయకులు బ్రహ్మయ్యలు ఉన్నారు.

ఆర్డీఎస్ కాలువ లీకేజీ నీటిని తక్షణమే అరికట్టాలని మాజీ సింగల్ విండో అధ్యక్షులు

బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా టి.కె నరసింహులు

మూసాపేట్, జనవరి 9 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా మూసాపేట మండలం నూతన అధ్యక్షులు టి.కె నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్ష నియామక పత్రాలను బుధవారం అధ్యక్షులకు అందజేశారు బిజెపి పార్టీ నియమావళి ప్రకారం సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పీకే నర్సింలు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ అందరిని కలపకపోయి పార్టీ కోసం అహర్నిశలు చేస్తానని అందరూ భారతీయ జనతా పార్టీ కోసం అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలు

మక్తల్ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త: జిల్లా సైక్లింగ్ క్రీడాకారులు ఈనెల 6,7 తేదీలలో మేడ్చల్ జిల్లా కీసరలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలలో నారాయణ పేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని, రోడ్డు స్పీడ్ 5 కిలో మీటర్ల సైకిల్ పోటీలలో మంచి పర్ఫామెన్స్ చేశారు. సైకిల్ క్రీడలలో పాల్గొన్న భరత్‌కుమార్‌కు మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిష్టయ్య, ఖేలో ఇండియా సైక్లింగ్ అకాడమీకోచ్ కృష్ణ,ప్రభాకర్,ధర్మతేజ్,ప్రశంసాపత్రం అందజేశారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన భరత్ కుమార్ అందుకు కృషి చేసిన ఉపాధ్యాయురాలు బి.దీపను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరంధాములు, ఉపాధ్యాయులు బాబు, అశోక్, సువర్ణ, ఆశోక్, శ్రీవిద్య శాలు వా, మెడల్‌తో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి!

దైవ దర్శనానికి వస్తే భక్తుల ప్రాణాలు తీస్తారా?

స్వామి వారి భక్తుల మరణం బాధాకరం!

మరణించిన వారి కుటుంబాలకు

రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి

ధన్వాడ,జనవరి 9 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్తే కనీస భద్రత కల్పించకుండా భక్తుల భక్తుల ప్రాణాలు తీస్తారా? అంటూ ప్రశ్నించారు. టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతోనే స్వామి వారి భక్తులు మరణించారని, దీనికి టీటీడీ చైర్మన్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పాలక మండలి మొత్తం ఉత్తుత్తి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య భక్తుల కోసం కనీస భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

ప్రాణాలతో చెలగాట మాడుతున్న కోళ్ల ఫారంను మూసివేయాలి

బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

పెబ్బేరు జనవరి 9 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ ఫామ్ ను వెంటనే మూసివేయాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కంచిరావుపల్లి ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ సమీపంలో ఉన్న స్నేహ చికెన్ ఫామ్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించడానికి వెళ్లారు. స్నేహ కోళ్ల ఫారం సిబ్బంది బీసీ సంఘం నాయకులను లోనికి అనుమతి ఇవ్వకపోవడంతో అక్కడనే యుగంధర్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసనను ప్రజలు భరించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు పైపడ్డ వారికి ఊపిరి ఆడక వనపర్తి కెళ్ళి చికిత్సలు పొందినట్లు గ్రామస్తులు చెబుతున్నారని తెలిపారు. కోళ్ల ఫారంలో ఏం జరుగుతుందో చూడడానికి వెళ్దామంటే సిబ్బంది అనుమతి ఇవ్వడం లేదని

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాచాలా యుగంధర్

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క చికెన్ దుర్వాసనతో ప్రజలకు రోగాలు వస్తుంటే మరోపక్క నాయకులు మద్దతు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు క్యాన్సర్ వ్యాదులతో పాటు, భూములు పంటలు పండని స్థితికి చేరాయి అన్నారు. శ్వాస ఆడక కొందరు వృద్ధులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని, భూములు కొనుగోలు చేసినప్పుడు పక్క రైతులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని మాయమాటలు చెప్పి నేడు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్తులు చెప్పుతున్నది ఎంతవరకు నిజమా అని తెలుసుకోవడానికి లోపలికి వెళ్దామంటే సిబ్బంది అనుమతి ఇవ్వదన్నారు. దీన్ని బట్టి చూస్తే చికెన్ పేరుతో స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఉన్న ఆరోపణలు నిజమేనని అర్థమయితుందన్నారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్నేహ చికెన్ ఫామ్ మూసివేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు వెనకాడితే ప్రజలతో కలిసి కోళ్ల ఫారం మూసివేసే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, అంజి సాగర్, గుర్రం రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, దేవర శివ, జితేందర్, గ్రామస్తులు ఎల్లారెడ్డి, విజయ్, గంధం సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

షేక్ ఫాతిమా పేరుతో విద్యాలయాలు స్థాపించాలి

బీఎస్పీ దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జ్ జనంపల్లి వినోద్ కుమార్

కొత్తకోట జనవరి 9 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డు మదీనానగర్ కమాన్‌లో బహుజన నాయకులు ఏర్పాటు చేసిన షేక్ ఫాతిమా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జనంపల్లి వినోద్ కుమార్ పాల్గొని పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశపు ముస్లిం మహిళలకు ఇతర సామాజిక వర్గాల మహిళలకు సావిత్రిబాయి పూలే తో కలిసి ఉపాధ్యాయురాలిగా సేవలు అందించారని, మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు చేస్తున్న సంఘసంస్కరణలో తోడ్పాటున అందించారనీ ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం బహుజనులుగా మన అందరి బాధ్యత అని వారిని కొనియాడారు. సంస్కర్తగా, సామాజికంగా అనేక ఉద్యమాలు సంస్కరణలు చేయడంలో కృషి చేశారు. షేక్ ఫాతిమా ఆధునిక భారతదేశ తొలి ముస్లిం టీచర్ అనే విషయం సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేకి రాసిన లేఖలో బయటపడిందని గుర్తు చేశారు. మహిళలకు పాఠశాలలు పెట్టేందుకు, కులవివక్షను వ్యతిరేకిస్తున్న పూలే దంపతులను జ్యోతిబా తండ్రి వెళ్లగొట్టినప్పుడు వారికి ఆశ్రయం ఇవ్వడమే గాక తమ ఇంటిలోని ఒక భాగాన్ని పాఠశాలగా ఇచ్చిన ఉదాత్తురాలు షేక్ ఫాతిమ అని ఆమెను స్మరించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షేక్ ఫాతిమా చేసిన సామాజిక కార్యక్రమాలను గుర్తించి వారి ప్రస్తావనాన్ని పాఠశాల పుస్తకాలలో చేర్చినందుకు భావితరాలకు తెలిసే విధంగా కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా షేక్ ఫాతిమా ఔదార్యాన్ని గుర్తించి ఆమె పేరున విద్యాలయాలు, కళాశాలలు, యూనివర్సిటీలు స్థాపించాలని భావితరాలకు తెలిసే విధంగా ఆమె జీవిత చరిత్రను తెలంగాణ పాఠంశాలలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణలోని మైనార్టీ గురుకులాలకు షేక్ ఫాతిమా పేరును పెట్టాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మైనార్టీ నాయకులు సలీం, లతీఫ్, ముజీబ్, అశ్వక్, ఇమ్రాన్ ఖాన్, ఖాజా కుద్బుద్దిన్, మహమూద్ హబీబ్, యునుస్, స్టీఫెన్, కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

బీజేపీ మండల అధ్యక్షుల ఎన్నిక

గద్వాల, జనవరి 9 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా 17 మంది నూతన మండల అధ్యక్షులు మరియు 17 కౌన్సిల్ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి విద్యా సాగర్ రెడ్డి, ధ్రువీకరణతో గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా నియామకం జరిగిన 17మంది మండల అధ్యక్షులు, 17మంది కౌన్సిల్ సభ్యులు బిజెపి పార్టీ నియమావళి ప్రకారం సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ అందరిని కలపకపోయి విధంగా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. గద్వాల పట్టణ అధ్యక్షురాలుగా రజక జయశ్రీ ,గద్వాల మండల అధ్యక్షుడు టి.శ్రీనివాసులు,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, గట్టు మండల అధ్యక్షుడు జి నాగరాజు,ఉండవెల్లి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రాజోలి మండల అధ్యక్షుడు శషి కుమార్, ఐజ మండల అధ్యక్షుడు గోపాల్ క్రిష్ణ, ఐజ పట్టణ అధ్యక్షుడు భగత్ రెడ్డి, ఇటిక్యాల మండల అధ్యక్షుడు బి.నాగరాజు, వడ్డేపల్లి పట్టణ అధ్యక్షుడు బి. రామకృష్ణ, అల్లంపూర్ పట్టణ అధ్యక్షుడు శరత్ బాబు, మానోపాడు మండల అధ్యక్షుడు మురళి క్రిష్ణ, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, రజక నరసింహ,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు ,బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు, జిల్లా బిజెపిఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, తదితరులు ఉన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామక పత్రాలు ఇస్తున్న బీజేపీ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి

మహిళల విద్యా వికాసానికి ఫాతిమా షేక్ కృషి ఎనలేనిది

మైనార్టీ గురుకులాల ఆర్ఎల్‌సి కిరణ్మయి

కల్వకుర్తి, జనవరి 9 ప్రభాతవార్త:మహిళల విద్యా వికాసానికి అభ్యున్నతికి ఫాతిమా షేక్ చేశారు. సావిత్రిబాయి పూలేతో పాటు విద్యాసంస్థలు నడిపిన ఆధునిక భారత మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని మైనార్టీ గురుకులాల ఆర్ఎల్‌సి కిరణ్మయి పేర్కొన్నారు. విద్య వ్యవస్థ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ సి.కిరణ్మయి అన్నారు. గురువారం ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆర్ఎల్ సి కిరణ్మయి సిబ్బందితో కలిసి ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎల్ సి కిరణ్మయి మాట్లాడుతూ ఫాతిమా షేక్ సావిత్రిబాయి పూలే సహో పాధ్యాయి పూలే దంపతులతో కలిసి అసమానతలపై పోరాడిన దీశాలి అని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పాలిట ఫాతిమా షేక్ చదువుల తల్లి అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అంతకంటే ముందు పాఠశాలలో ఓ విద్యార్థిని వేసిన ఫాతిమా షేక్ వేషధారణ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలకు చాలా బాగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రూపరాణి, ఉపాధ్యాయురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్ వేషాధారణలో విద్యార్థిని, ఉపాధ్యాయ బృందం

ఇటిక్యాల,ఎర్రవల్లి మండలాల బిజెపి అధ్యక్షుల నియామకం

జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్న నాయకులు

ఇటిక్యాల, జనవరి 9 ప్రభాతవార్త : ఉమ్మడి మండలాలు ఇటిక్యాల. ఎర్రవల్లి మండలాలకు బిజెపి పార్టీ అధ్యక్షులను నియామకం చేపట్టి వారికి నియామక పత్రాలను అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ప్రభాకర్ జిల్లా ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలం బిజెపి పార్టీ అధ్యక్షునిగా సాతర్ల గ్రామానికి చెందిన అబ్దుల్లా. అలాగే ఎర్రవల్లి మండలానికి వేముల గ్రామానికి చెందిన జగదీశ్‌రెడ్డిని నియమించినట్లు వారు తెలిపారు. బిజెపి పార్టీ అధ్యక్షులు నియామకం కోసం గత నెల 31వ తేదీన పరిశీలకులు వచ్చి కురాసీల కార్యకర్తల ద్వారా అభిప్రాయాలను సేకరించారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఇటిక్యాల మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా అబ్దుల్లా, ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా జగదీశ్ రెడ్డి పేర్లను పరిశీలించి గురువారం వారిని నియమించి నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని పట్టణాలు మండలాలకు కూడా 17 మందిని అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా కొత్తగా నియామకమైన నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బిజెపి పార్టీ నుండి అధ్యక్షులుగా నియమించారని పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని వారు అన్నారు. మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ.డీకే అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ ప్రభాకర్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి డీకే సిగ్దారెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, బండల వెంకట్ రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దాస్ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా నాయకులు

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై గాయత్రి

నారాయణపేట టౌన్, జనవరి 9 ప్రభాత వార్త : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై గాయత్రి అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చునిసూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై ఆంజనేయులు, హెచ్‌సి నారాయణ, పిసిలు హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

అమరచింత బిజెపి మండల అధ్యక్షురాలుగా మంగ లావణ్య ఎన్నిక

అమరచింత,జనవరి9 ప్రభాతవార్త : అమరచింత మండల బిజెపి నూతన అధ్యక్షురాలుగా మంగ లావణ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. అమరచింత మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక చేసిన బిజెపి రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలకు అలాగే సహకరించిన బిజెపి మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మంగ లావణ్య ఎంపిక పట్ల బీజేపీ నాయకులు మేరువరాజు క్యామ భాస్కర్ అశోక్ కుమార్ నరాల నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీఓ

కొత్తకోట జనవరి 9 ప్రభాతవార్త : కొత్తకోట మండలం ముమ్మళ్ల పల్లి గ్రామంలో గురువారం మండల పంచాయతీ ఆఫీసర్ సుదర్శన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు వేటికి ఖర్చు చేస్తున్నారు అని కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిధులు ఖర్చు చేయాలనీ ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజి, తదితర వాటికీ నిధులు జాగ్రత్తగా ఖర్చు చేయాలనీ ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నాణ్యమైన భోజనం అందించాలని రుచికరమైన వంటలు విద్యార్థులకు పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

పెబ్బేరు జనవరి 9 ప్రభాతవార్త : పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పెబ్బేరు పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ తెలియజేశారు.పె

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం : ఎమ్మెల్యే

ఊర్కొండ, జనవరి 9 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఒక వరమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారంమండల కేంద్రంలోని రైతు వేధిక లో ఊర్కొండ మండలానికి సంబంధించిన 29 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదా రులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు అవకాశం లేకుండా, పారదర్శకంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.ఎవరైనా పైరవీలు చేస్తామని చెప్పి డబ్బులువసూలు చేస్తే తనమన అని చూడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే తన దృష్టికి తీసుకొని రావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క., ఎంపీ మల్లురవిలకు ఘన స్వాగతం

కల్వకుర్తి, జనవరి9 ప్రభాతవార్త: వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలలో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొనేందుకు గురువారం ఉదయం కల్వకుర్తి గుండా వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కల్వకుర్తి కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పిఘనంగా సన్మానించారు.అనంతరం స్థానిక పాలమూరు చౌరస్తాలో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయతీ విజయ్ కుమార్‌రెడ్డి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, దానిపై రుణమాఫీ కానీ రైతులు ఆందోళనకు గురవుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంలో రైతులు నిరుత్సాహం చెందుతున్నారని వినతి పత్రం అందించారు. అదే విధంగాపాడి రైతుల పెండింగ్లో ఉన్న పాల బిల్లులు సకాలంలో చెల్లిం చి, రుణ విముక్తి కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడి రైతులు తదితరులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12 మండలాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా 12 మంది నూతన మండల అధ్యక్షులు, ఆరుగురు జిల్లా కౌన్సిల్ సభ్యులను రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్రువీకరణతో జిల్లా ఎన్నికల సహా అధికారి పాండురంగారెడ్డి సహా ఎన్నికల అధికారి రాజేష్ ప్రకటించారు. నూతనంగా నియామకం జరిగిన 12 మంది మండల అధ్యక్షులు, ఆరుగురు జిల్లా కౌన్సిల్ సభ్యులు బిజెపి పార్టీ నియమావళి ప్రకారం సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగిరేలని విధంగా పనిచేయాలని సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ అందరినీ కలుపుకుపోయే విధంగా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షుడిగా అమర్‌నాథ్ గౌడ్

జడ్చర్ల, జనవరి 9 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జడ్చర్ల టౌన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఎడ్ల అమర్‌నాథ్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ తాను పట్టణాధ్యక్షుడిగా నియమించినందుకు ఎంపీ డీకే అరుణమ్మ, బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తానని ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాటం చేస్తానని అమర్‌నాథ్‌గౌడ్ తెలిపారు.తన నియామ కానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

ఇటిక్యాల, జనవరి9 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 13వ తేదీ వరకు కొనసా గుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామివారికి అర్చకులు బుచ్చయ్య చార్యులు, వంశపారంపర్య అర్చకులు, అలాగే ఉత్తనూర్ సత్యనారాయణ వారి శిష్యుల ఆధ్వర్యంలో వైభవంగా స్వామివారికి కళ్యాణోత్సవం జరిపించారు. కన్నుల పండుగగా సాగిన స్వామివారి కళ్యాణోత్సవంలో గ్రామ పెద్దలు. మహిళలు. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. అంతకుముందు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జయసింహయ్య స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అలాగే ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతేకాక స్వామి వారికళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జయసింహయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి అర్చకులు.. పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి అయిజ పట్టణ అధ్యక్షునిగా కంపాటి భగత్‌రెడ్డి

అయిజ జనవరి 9 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అయిజ పట్టణ అధ్యక్షునిగా కంపాటి భగత్ రెడ్డి నియామకమయ్యారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా కార్యాలయంలో తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ,ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వివిఎస్ ప్రభాకర్ అలాగే భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కంభంపాటి భరత్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఎంపికకు సహకరించిన మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డికి, డీకే స్నిగ్ధ రెడ్డిల కు, అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్, కేకేరెడ్డి వివిధ బూత్ అధ్యక్షులకు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమానికి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి మరియు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి గీతాంజలి విద్యార్థిని విజ్ఞశ్రీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్ విద్యార్తిని విజ్ఞశ్రీ సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్లు తెలిపారు. 7వ తేదీ నుంచి 2 రోజులపాటు జడ్చర్లలోని ఎస్‌వికేయం పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో విద్యార్థిని విజ్ఞశ్రీ ప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపికైనట్లు వారు తెలిపారు. విజ్ఞశ్రీని పాఠశాల డైరెక్టర్లు జోసెఫ్ రాయ్, నరేష్, మురళి, సరితలతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యాభిమానులు అభినందించారు.

పారదర్శకంగా బిజెపి మండల, పట్టణ కమిటీల ఎన్నిక

నారాయణపేట టౌన్, జనవరి 9 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో మండలాలు, పట్టణ అధ్యక్షుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు, సహాయ ఎన్నికల ఇంచార్జి గోవర్ధన్‌గౌడ్ తో కలిసి నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణ అధ్యక్షులను ప్రకటించారు. అద్యక్షుల ఎంపిక సామాజిక వర్గాలకు పూర్తి సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకుని ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా లోని నారాయణపేట పట్టణ అధ్యక్షుడుగా పోషల్ వినోద్ కుమార్, మక్తల్ పట్టణ అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి, కోస్గిఅధ్యక్షుడుగా పి.ప్రశాంత్‌లనుఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే నారాయ ణపేట మండలం అధ్యక్షులుగా సి.ఎన్.జ్యోతి, దామరిగిద్ద సంజీవ్ గౌడ్, మరికల్ ఎం.విష్ణు గోపాల్, ధన్వాడశివరాజ్, కోయిల్ కొండమధుసూదన్‌రెడ్డి, మక్తల్ ప్రతాప్ రెడ్డి, మాగనూర్.కృష్ణ ఎన్.నర్సప్ప,ఆత్మకూర్ అశోక్ భూపాల్, అమరచింత మంగ లావణ్య,నర్వ అజిత్ సింహారెడ్డి, మద్దూరు కమ్మరి శంకర్, దౌల్తాబాద్ అశోక్ అధ్యక్షులుగా ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. పార్టీ పటిష్టత కోసం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

చిన్న చింతకుంట, జనవరి 9 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలని స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. గురువారంజాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అంటూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాల బారిన పడతారని, మైనర్లకు వాహనాలు ఇస్తే పలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని దీని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలని ఆయన కోరారు. రోడ్డు నియమాలతో పాటుగా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి మెసేజ్, ఫోన్లు వస్తే తమ పూర్తి వివరాలతో పాటు, బ్యాంకు సంబంధించిన వివరాలను తెలుపరాదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలక మండలి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ● ఊర్కొండపేట ఆంజన్న ఆలయంలో పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఊర్కొండ, జనవరి 9 ప్రభాతవార్త: నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు దేవాల యాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఊర్కొండ పేట ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవో పేతంగా నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యా లకులుగకుండా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామ శివారులో ప్రసిద్ధి గాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవుడి ఆశీస్సు లను అందించి శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. రాష్ట్ర దేవదాయ శాఖ నుంచి ఇటీవల ఉత్త ర్వులు రావడంతో కార్యనిర్వాహణాధికారి సత్య చంద్రారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవా దాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మదనేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నారెడ్డి సత్యనారాయణరెడ్డి చైర్మెన్‌గా, పాలకమండలి సభ్యులుగా విజేందర్, రామావత్ పత్య,దారబంగారయ్య,గుండెమోని మల్లేష్, గోపాల్‌నాయక్, రమేష్, రజిత, కె.వెంకటయ్య, బొందయ్యగౌడ్,వెంకటయ్య,ఆంజనేయులు, వెంక టమ్మలు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలక మండలిదేవాలయ అభివృద్ధికి కృషి చేయా లని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలన లో వీఐపీ శాలువాల కోసం రూ.13లక్షల దేవుడి సొమ్మును వృథా చేశారని, ఇకనుంచి దేవాల యంలో ఒక్క రూపాయి కూడా వీఐపీ శాలువుల కోసం కేటాయించవద్దని హెచ్చరించారు. అనం తరం నూతన పాలక మండలిని పూలమాలలు, శాలువాలతోఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నూతన పాలక మండలిని సన్మానిస్తున్న దృశ్యం

అల్లంపూర్ రైతులకు సాగునీటిని విడుదల చేయించాలి

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ● రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే వినతి

ఇటిక్యాల, జనవరి 9 ప్రభాతవార్త: ఏపీ నుండి సాగునీటిని విడుదల చేయించి అల్లంపూర్ చివరి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని గురువారం హైదరాబాదులో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలిసి వినతి పత్రం సమర్పించారు.సానుకూలంగా ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నెట్టెంపాడు ప్రాజెక్టుకింద రిజర్వాయర్ పనులు 99,100,106 కాలువనిర్మాణ పనులు పెండింగ్లో ఉంది అసంపూ ర్తిగా ఉన్నాయని పై కాలువ పనులను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ కుమార్‌ను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలసి కోరారు. అదేవిధంగా ఆర్డీఎస్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ 12 నుండి 40 వరకు గలచివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కూడా మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలసి ఇచ్చిన వినతి పత్రంలో అల్లంపూర్ నియోజకవర్గంలోని రైతులు రెండో పంట సాగు చేశారని పంట చివరి దశలో ఉన్న తరుణంలో తుంగభద్ర నదిలో నీరు అడుగంటి పోయిందని దీంతో ఆర్డీఎస్ తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాల మోటర్ పంపు లకు సాగునీరుఅందకపోవడంతో పంటలు ఎండిపోతున్నా యని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు.గత వారం రోజుల నుండి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు తుంగభద్ర డ్యామ్ అధికారులతో ఇరిగేషన్ శాఖఅధికారులతో, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆర్డీఎస్ కు రావాల్సిన రెండో ఇండెంట్‌లో ఒక్క టీఎంసీ సాగునీటిని విడుదల చేయాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యేవిజయుడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విన్నవిం చారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

మంత్రి ఉత్తమకుమార్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇరిగేషన్ శాఖ మంత్రి ప్రభుత్వంతో మాట్లాడి తుంగభద్ర డ్యామ్ నుండి తెలంగాణకు ఏపీకి రావలసిన సాగునీటిని త్వరగా విడుదల చేయించే విధంగా చూడాలని ఎమ్మెల్యే విజయుడు వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే నెట్టెంపాడు రిజర్వాయర్ పనుల్లో భాగంగా 99. 100. 106 ప్యాకేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడంతోపాటు ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు అనుసంధానం చేయాలని అలాగే తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా మల్లమ్మ కుంట పను లకు టెండర్లు పూర్తి అయిన పనులు ప్రారంభం కాకపోవడం వల్ల అల్లంపూర్ రైతాంగానికిసాగునీటి కష్టాలుఉన్నాయని అందుకు త్వర గా మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజయుడు ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఏపీ ప్రభుత్వం ఆ శాఖ మంత్రులతో అధికారులతో మాట్లాడి త్వరగా సాగునీటిని విడుదల చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యేకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే విజయుడు తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : బిజెపి నాయకులు

నారాయణపేట టౌన్, జనవరి9 ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నారాయణపేట జిల్లా బిజెపి అద్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ అన్నారు. ఆన్ని వర్గాలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి మోసం చేసిందని విమ ర్శించారు. గురువారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ నట్టేట ముంచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమ ర్శించారు.ఈ ప్రభుత్వం రైతులు,మహిళలు,నిరుద్యోగులు, విద్యా ర్థులు, కార్మికులను మోసం చేసిందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫి చేస్తామని ఆశచూపిఎన్నో కొర్రీలు పెట్టి నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల రుణమాఫి చేయలేదని అన్నారు. అలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వెలు ఇస్తామని చెప్పి ఒక ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామనిచావు కబురు చల్లగా చెప్పారని విమ ర్శించారు. మొదట వరి ధాన్యానికి బోనస్ 5వందలు ఇస్తామని తరువాత కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ అంటు ఈ ప్రభుత్వం తిరకాసు పెట్టిందని అయినా నేటికీ బోనస్ డబ్బులు రైతు ఖాతాలో జమచేయక పోవడం చూస్తే ఈ ప్రభుత్వానికి రైతుల

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అలాగే మహిళలకు నెలకురూ. 2500,నిరుద్యోగ భృతి,పింఛన్లు,పెంపు, విద్యార్థులకు స్కూటీలు, పేదలకు ఇళ్లు ఇలా అనేకంగా హామీలు ఇచ్చి అందరినీ మోసం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు,పట్టణాలు అభివృద్ధిచెందుతున్నాయి అన్నారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసంనయా పైసా ఇవ్వలేదని పైగా కేంద్రం ఇస్తున్న నిధులను బదిలీచేస్తూ తామే అభివృద్ధి చేస్తున్నా మని గొప్పలు చెప్పుకుంటున్నారుఅన్నారు.వాస్తవానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ఎప్పుడుకలిసి కుమ్మక్కురాజకీయాలు చేస్తున్నాయని అన్నా రు.కానీ ఆరెండు పార్టీలో బిజెపి ఒకరితో ఒకరు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని అనడం విడ్డూరంగా ఉందన్నారు.విటి బాగోతాలు ప్రజలకు వివరించి కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బిజెపి గెలుపుకు సిద్ధం కావాలని పిలుపనిచ్చారు.

ట్రాఫిక్ పరికరాల ప్రదర్శన

ట్రాఫిక్ పరికరాలను ప్రదర్శించిన సిబ్బంది

మహబూబ్‌నగర్, జనవరి 9 ప్రభాతవార్త : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలో భాగంగా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ భగవంత్ రెడ్డి, సిబ్బంది బద్రీనాథ్ ఎస్సై ఎల్. రమేష్, హైదర్ అలీ కానిస్టేబుల్స్ కలిసి, తెలంగాణ స్టేట్ లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం జడ్చర్లమండల పరిధిలోని పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వి కెఎమ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ట్రాఫిక్నాల్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు పరికరాలు డ్రంకన్ డ్రైవ్ మిషన్, లెడ్ బటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్స్, కెమెరాలు,టాబ్స్ మొదలగు పరికరాలుగురించి బోధిస్తూ విద్యా ర్థులకు ట్రాఫిక్‌పైన అవగాహన కల్పిస్తూ త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, వివిధ రకాల కార్టూన్స్, చూయిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఐక్యూఏసి డైరెక్టర్‌గా మధుసూదన్‌రెడ్డి

ఉత్తర్వులు జారీ చేసిన వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త: పాల మూరు యూని వర్సిటీలో మైక్రోబ యాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫె సర్‌గా సేవలంది స్తున్న డా మధుసూదన్‌రెడ్డిని ఐక్యూఏసి డైరెక్టర్ గా నియమిస్తూ ఉపకులపతి ఆచార్య జి.ఎన్ శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీ చేసారు.మధుసూదన్‌రెడ్డిగతంలో పరీక్షల నియం త్రణ అధికారిగా, సంయుక్త సంచాలకులుగా, ఇంచార్జి రిజిస్ట్రార్, విభాగాదిపతిగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. త్వరలో పీయూలో న్యాక్ పీర్‌టీం సందర్శన ఉన్నందున మంచి గ్రేడ్ వచ్చేందుకు కృషిచెయ్యా లని వీసీ అన్నారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు .కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో డిఎస్పీ బుచ్చయ్య

మాట్లాడుతున్న నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో డిఎస్పీ

బ్యిజినేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో డిఎస్పీ బుచ్చయ్య అన్నారు. సే నో టు డ్రగ్స్ అనే అంశంపై పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించారు. డిఎస్పీ బుచ్చయ్య మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌ను తీసుకున్న వ్యక్తి శారీరకంగా, మానసికంగా పూర్తిగా దెబ్బతినిఅసాంఘీక కార్యకలాపాలకుపాల్పడి జైలుపాల య్యారని హెచ్చరించారు.కొంతమంది మత్తుకు బానిసలై కొంత కాలానికి తీవ్రమానసిక సంఘర్షణలతో ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఎక్కడై నా డ్రగ్స్ సమాచారం తెల

వార్త జాతీయ దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పెబ్బేరు జనవరి 9 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి బుధవారం పెబ్బేరు లో వార్త జాతీయ దినపత్రిక వనపర్తి జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్త దినపత్రిక పెబ్బేరు రిపోర్టర్ రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు గంధం రాజశేఖర్, దయాకర్ రెడ్డి,గంధం రంజిత్ కుమార్, రాజేష్, సూగుర్ శివ, పెద్ది రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి

◆ దక్షిణ భారత స్థాయికి ఎంపికైన జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యాయుడు

బహుమతి అందుకుంటున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పట్టణం, మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయ ప్రదర్శన విభాగంలో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, గద్వాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి.నాగరాజు ఎస్ఏ (సాంఘీక శాస్త్రం) రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ బహుమతిని మహబూబ్‌నగర్ జిల్లా డిఈఓ ప్రవీణ్ కుమార్, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్ఈఆర్‌టి డైరెక్టర్ రమేష్,ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేతుల మీదుగాఅందుకున్నారు. అలాగే ఆయన పుదుచ్చేరిలో ఈ నెల 21 నుండి 25 వరకు జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ ఘని, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పావన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య , ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

భరోసా సెంటర్‌తో బాధితులకు న్యాయం

◆ సమస్య ఉంటే 100కు డయల్ చేయండి : డిఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్, జనవరి9 ప్రభాతవార్త: మహిళలకు భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్‌తో పాటు న్యాయం కూడా జరుగుతుందని ఏదైనా సమస్య ఉంటే 100 కు డయల్ చేయాలని షీటీం ఎల్లప్పుడూ సహాయంగా ఉంటుందని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు భరోసానిచ్చారు. డి.జానకి ఆదేశాల మేరకు, షీటీమ్, భరోసా టీమ్ సభ్యులతో గురువారం మహబూబ్‌నగర్ లోని పంచవటి హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. షీటీమ్ ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుంది, ఈవ్‌టీజింగ్ సోషల్ మీడియా వేధింపులను పెంచడం,మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం,బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బాండెడ్ లేబర్, పోస్కో చట్టం పని వేధింపులు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్,యాంటీ ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ షీటీమ్ ఎల్లప్పుడూసమస్యల్లో సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవ సరంగా 100 కు, షీటీమ్ నంబర్ 8712659365 ను సంప్రదించాలన్నారు. భరోసా సెంటర్ (భరోసా సెంటర్) అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక సేవా కేంద్రం, ఇది మహిళలు,పిల్లలు,కుటుంబ హింసబాధితుల కోసంమద్దతు న్యాయం పొందడానికి సహాయపడుతుందన్నారు. భరోసా సెంటర్ వివిధ విభాగాలతో పనిచేస్తూ, బాధితులకు ఒకే చోట అన్ని సేవలను అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలింగ్ అందిస్తారని తెలిపారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు, విచారణను వేగవంతం చేయేందుకు ప్రత్యేక పోలీసు విభాగం ఉంటుందని, భరోసా కేంద్రం 8712659280ను సంప్రదిస్తే అవసర మైన బాధితులకు తాత్కాలిక ఆశ్రయంఅందిస్తారని తెలిపారు.కార్యక్రమానికి 1500 మంది విద్యార్థులు హాజరయ్యారు. రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ గాంధీ నాయక్ సర్,భరోసా ఇంఛార్జి డబ్ల్యూ ఎస్ఐ సుజాత, షీటీం సభ్యులు వనజ రెడ్డి, రఘు స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

సత్యనారాయణ రెడ్డి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

-బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త: మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి అకస్మాత్తు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అని, ఆయన స్థానాన్ని ఎవరు పూర్తి చేయలేరని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో వివిధ గ్రామాలకుచెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై సిపిఎం నిరసన

తెలకపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేల చెల్లించి ఇస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాకుండా ఎకరాకు రూజ12000 చెల్లిస్తామని అనడం అన్యాయమని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన వానకాలం సీజన్ కు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. అసలు వానకాలానికి సంబంధించి ఇస్తారో లేదో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీ ప్రకారం రూ.15 వేలు అని చెప్పి నేడు రూ.12 వేలు చెల్లిస్తామని ప్రకటించడం అన్యామని అన్నారు. వానా కాలానికి రైతు భరోసావారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్. మండలకమిటీ సభ్యులు జగదీష్,విజయ్‌గౌడు,హుస్సేన్ మండల నాయకులు వెంకటయ్య, బాబు, శ్రీను, ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.

వైద్య అధికారికి ఆశా కార్యకర్తల వినతి

తెలకపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: ఆశా కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల ఫిక్స్ వేతనం చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడికి వెళ్లేందుకు ముందస్తుగా మండల కేంద్రంలోని పి హెచ్‌సి లో సిఐటియు నాయకులు, ఆశ కార్యకర్తలు మండల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశాల సమ్మె శిబిరాల దగ్గరకు వెళ్లి ఇప్పుడు ఇస్తున్న దానికంటే మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడింతలు రెట్టింపు చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు.అనేక దఫాలుగా ఆశా వర్కర్లు ఆందోళనలను నిర్వహించారని అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే జనవరి 21న అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పది కిలోమీటర్ల పాద యాత్ర నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.బడ్జెట్ సమావేశాల ముందుఅన్ని జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఇండ్ల ముందు నిర్వహించే ఆశాల ముట్టడి కార్యక్రమాన్నిఅధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల నాయకురాలు భారతి, పుష్ప, చంద్రకళ, మాధవి పాల్గొన్నారు.

నేడు మద్దూరు గ్రామసభ

మద్దూర్, జనవరి 9 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో మద్దూర్ గ్రామపంచాయతీ గ్రామసభ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రాము ఒక ప్రకటనలో తెలిపారు గ్రామపంచాయతీలోని ప్రజలందరూ ఈ ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ గ్రామ సభలో ఇంటి పన్ను ఇతర అంశాలపై చర్చ జరుగుతుందని సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

భూ అక్రమ దారుల పట్టాలు వెంటనే రద్దు చేయాలి

కృష్ణ, జనవరి9 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమల్ గ్రామ శివారులో సర్వే నెంబరు 68 లో 36 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని, అక్రమంగా మక్తల్ పట్టణ ప్రాంతానికి చెందిన కొంతమంది కబ్జాదారులు (గత ప్రభుత్వ నాయకులు) ఏడేళ్ల క్రితం అసైన్మెంట్ పేరుతో రికార్డులో తమ పేరును నమోదు చేసుకున్నారు. ఇదే విషయమై గత నెల 28న అక్రమ కబ్జాదారులపై 15 మందికి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చసిన మూడు రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికీ వివరణ ఇవ్వలేదు. రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుని అక్రమంగా పొందిన భూపట్టాలను రద్దు చేసి, వాస్తవ సాగుదారులకు పంపిణీ చేయాలని జ్యోతిరావు పూలే, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు చర్యలకు పూనుకోకపోతే కృష్ణ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జ్యోతిరావు పూలే బిసి సంఘం కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్, కృష్ణ మండల అధ్యక్షుడు రాయచూరు రాజు, గుడేబల్లూరు అధ్యక్షుడు బొల్ల బోడి దేవప్ప, గుడిసె అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల ఈవీఎం గోడౌన్‌ను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా, కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్శనలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించారు. మరియు సీసీటీవీ ద్వారా అక్కడ భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వివి.ప్యాట్లు మరియుఇతర ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.అలాగే, ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు తీరునుకూడా సమీక్షించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకుసంబంధించి, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన ఎన్నికల నిర్వహణలో పారదర్శకత మరియు భద్రతకు మరింత ప్రాధాన్యతనిచ్చే లక్ష్యంగా సాగిందని జిల్లా కలెక్టర్ తెలిపినారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మహ్మద్ హుస్సేన్, బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త: నాగర్‌కర్నూలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలన్నారు. అందుకోసం ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో 100ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు, తిరుపతయ్య, భాస్కర్‌రెడ్డి, బషీర్ అహ్మద్, లత తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్యాన్ని తొలి దశలోనే గుర్తించాలి

-దివ్యాంగులకు సాధికారత చేకూర్చాలి - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి

కిట్స్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి9 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ దివ్యాంగుల సాధికారత సంస్థ,హైదరాబాదు, వైద్య మరియు ఆరోగ్య శాఖ, మరియు జిల్లా సంక్షేమశాఖ సంయుక్తంగా కలిసి ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు మరియు అంగన్వాడి టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి ప్రారంభించారు. ప్రజలకు అవగాహన కలిగించి, సరైన జాగ్రత్తలుతీసుకోవడం వల్లఅంగవైకల్యాన్ని నివారించవచ్చని, తొలి దశలోనే అంగవైకల్యాన్ని గుర్తించి సరియైన చికిత్స చేయడం వల్ల అంగవైకల్యాన్ని అధిగమించవచ్చని తెలిపారు. ఈ గురుతర బాధ్యత ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయిన ఎఎన్ఎమ్‌లు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లదే అని సూచించారు. శిక్షణలో పాల్గొన్న వారికి అవగాహన కిట్లను (ఫ్లిప్ బుక్, క్యాలెండర్స్) అందజేశారు. రాష్ట్ర శిక్షకులురుషికేష్‌దేశ్ పాండే మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు,కాన్పు సమయంలోను, మరియు ప్రసవించిన తర్వాత కొన్ని జాగ్రత్తలు వల్ల మరియు పరీక్షల వలన మరియు చికిత్సల వలన అంగవైకల్యాన్ని నివారించవచ్చని,శిశు తొలి దశలోనే గుర్తించి సరియైన చికిత్స అనగా శస్త్ర చికిత్సలు, కొన్ని ఉపకరణాలను అమర్చడం వలన, ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ తదితర పద్ధతుల వలన అంగవైకల్యాన్నిఅధిగమించవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఏమ్ఎన్ఓ డా.వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్, రాష్ట్ర శిక్షకులు రిషికేష్ దేశ్‌పాండే, గౌతమ్ రాజ్, అనిల్ కుమార్, డిపిఓ రేనయ్య, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎచ్ఈ ఓ లు రాజేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

◆ అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

◆ కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి :

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్ జనవరి 9 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్నిచర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటుచేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదని. వనపర్తి జిల్లాలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారని తెలిపారు.తద్వారా ఎన్నోసంచలనాత్మక నేరాలను చేదించవచ్చని ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలుఅమర్చుకోవాలని సూచించారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని.ఆరుబయట వాహనాలకు హాండిల్‌లాక్‌తో పాటు వీల్‌లాక్ వేయాలని తెలిపారు. వాచ్మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని తెలిపారు. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలని బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితేదొంగలు అపహరిస్తారని జాగ్రత్తగాఉండాలని అన్నారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదావనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అంగవైకల్యం మానసిక వ్యాధి కాదు

◆ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని

వనపర్తి క్రైమ్ జనవరి 9 ప్రభాతవార్త: జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ వారి న్యాయ సేవలు మానసిక వైకల్యం గలవారు మేథో సంబంధమైన వైకల్యం గల వారికై ఏర్పాటు చేసిన స్కీం, 2024 ను అమలు పరచడంలో భాగంగా బుధవారం పట్టణంలోని పునరావాస కేంద్రంలో ఏడుమంది పిల్లలు వారి తల్లులు, నిర్వాహకులు సంరక్షణతో ఉన్నారని తెలిపారు. కేంద్రంలోని ఆయలు వారి బాగోగులు చూస్తూ వారికి ఫిజియోథెరపీలు కూడా అందిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఇద్దరు మానసిక వైకల్యం కలిగిన ఇద్దరు పిల్లలు ఉన్నారని వారికి వారి తల్లిదండ్రులు ఆయాల సంరక్షణలో ఉంచి వెళ్లారని కేంద్రం వాళ్ళు తెలియజేశారు.జిల్లా పరిషత్ కాంపౌండ్స్‌లో నిర్వహిస్తున్నపునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడికి వచ్చేవారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్నటువంటి మానసిక వికలాంగులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషన్ ను సందర్శించి వారికి ఉన్నటువంటి అవసరాలను అడిగితెలుసుకున్నారు.వారికి ఎటువంటి పోషకాహారాన్ని అందిస్తున్నారని యాదమ్మఅనే మహిళ ఓరియంటేషన్ రెండు రోజుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమము పేపర్ వార్తని చూసి జిల్లా న్యాయ సేవ సంస్థను ఆశ్రయించిందని. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వివరాలను సేకరించి భవిత నిర్వాహకరాలతో మాట్లాడి ఆ అమ్మాయికి భవిత కేంద్రంలో చేర్పించడానికి తగినచర్యలు తీసుకున్నారని తెలిపారు. పాపను భవిత కేంద్రంలో అడ్మిషన్ చేయమని పాప యొక్క తల్లిదండ్రులకు కోరారు. కార్యక్రమంలో జి.ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, మధు పారా లీగల్ వాలంటీర్, మహేశ్వరి పారా లీగల్ వాలంటీర్, వెంకన్న అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, వసంత కమ్యూనిటీ డెవలప్మెంట్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు నందు యాదగిరి

బిజినేపల్లి, జనవరి9 ప్రభాతవార్త: సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అలుపెరుగని పోరాటం చేస్తోందని తాలుకా అధ్యక్షుడు నందు యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన నూతన మండల కమిటి ఎన్నికలో పాల్గొని మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ విలువలతో పనిచేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వర్కింగ్ జర్నలిస్టుల నిరంతరం పాటు పడుతున్నారన్నారు. నూతన కమిటిని ఎన్నికల పరిశీలకుడు కొండకింది మాధవరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లతో పాటు జర్నలిస్టులకు ప్రత్యేక కోటా ద్వారా డబుల్ బెడ్రూంలు మంజూరు చేసేలా పోరాటం చేసేందుకు జర్నలిస్టులంతా యూనియన్‌లకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. హెల్త్ కార్డులు అందకపోవడంతో చాలా మంది జర్నలిస్టు కుటుంబాలు ఆనారోగ్యం పాలై సరైన వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. మండల నూతన అధ్యక్షుడిగా కరిగళ్ల సుదర్శన్,ప్రధానకార్యదర్శిగా అల్లోజీ, గౌరవ అధ్యక్షుడిగా విజయ్, ఉపాధ్యక్షులుగా నరసింహ, సట్ల సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా జహంగీర్, సురేందర్ లను ఎన్నుకున్నారు.టీయూడబ్ల్యూజే (ఐజేయూ)తాలుక కమిటి సభ్యులు దర్వేష్,సాయిలు, మస్కూరి బంగారయ్య, మిద్దె బంగారయ్యలు ఉన్నారు.

కొత్ర పాఠశాలలో గణితమేళ

వెల్దండ, జనవరి 9 ప్రభాతవార్త: వెల్దండ మండలం కొత్ర గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఫోరం ఆధ్వర్యంలో 3 మండలాలకు సంబంధించిన 150 మంది విద్యార్థులచే గురువారం గణిత మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గణిత పోరం అధ్యక్షులు కందికొండ శ్రీనివాసులు పాల్గొని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులచే వివిధ రకాల అంశాలకు సంబంధించి గణిత ఉపాధ్యాయురాలు సరిత పర్యవేక్షణలో మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. 12 మంది గణిత ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులుప్రదర్శించిన గణిత ప్రదర్శలను కొనియాడారు.ఈ సందర్భంగా కందికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు గణితం అంటే భయపడిన అవసరం లేదని, ఇలాంటి మేళా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గణితం పట్ల అభిరుచి పెంపొందించుకోవాలనిసూచించారు.కార్యక్రమంలో నోడల్ అధికారి రవీందర్ నాయక్, పాఠశాల హెచ్ఎం ప్రేమకుమారి, ప్రతిభ కనబరిచినవిద్యార్థులకుబహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగయ్య, కూన శ్రీనివాసులు, రవి కిరణ్, చెన్నకేశవులు, జహంగీర్, తార్య, రాజేందర్ రెడ్డి, లక్ష్మణ్, రామారావు, విజయ్‌కుమార్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం



కల్తీ